## 2025,ఆగస్టు 11, సోమవారం





మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
ద్వితీయ - మ. 11:04 వరకు
తృతీయ - ఆ తరువాత ప్రారంభం
నక్షత్రం
పూర్వభాద్రపద - ఉద. 6:15 వరకు
ఉత్తరభాద్రపద -ఆ తరువాత ప్రారంభం
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:30 - 5:15
అభిజిత్ ముహూర్తం: 12:00 - 12:52
అమృతకాలం: ఉ. 8:11 - 9:59
అశుభ సమయాలు
రాహుకాలం: ఉ. 7:39 - 9:15
యమగండం: ఉ. 10:52 - 12:28
దుర్ముహూర్తం: ఉ. 12:52- 1:44 & మ. 3:29 - 4:21
వర్జ్యం: ఉ. 8:11- 9:59

# రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా

**నేరేడుగొమ్ము,ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నేరడుగొమ్ము మండల పరిధిలోని కొత్తగా పట్టదారు పాసుపుస్తకాలు పొందిన రైతులంతా. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా సైట్ ప్రారంభం కావడం జరిగింది ఈనెల 5వ తేదీ వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ అర్హులని మండల ఏఈవో వెంకటేష్ అన్నారు. రైతు బీమా పథకానికి కావలసిన ధ్రువ పత్రములు 1) పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్. 2) పట్టాదార్ ఆధార్ కార్డు జిరాక్స్. 3) నామిని ఆధార్ కార్డు జిరాక్స్. 4) అప్లికేషన్ ఫారములు జతచేసి నేరేడు గొమ్ము మండల కేంద్రంలో సంప్రదించగలరు. ఆఖరు తేది. 13-8-2026. ఉన్నందున అప్లై చేసుకోగలరు. రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా.అని ఆయన అన్నారు.

# వివాహ శుభకార్యాలకు ఎమ్మెల్యే, మంత్రి హాజరు



**కరీంనగర్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సతీమణి డా. అనూరాధతో కలిసి నగరంలోని వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు.
వి కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మనవరాలి పెళ్లికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి హాజరై ఆశీర్వదించారు.
జ్యోతినగర్‌లో ముస్కు ఉపేందర్ రెడ్డి నిశ్చితార్థానికి, సప్తగిరి కాలనీలో కనకం అశోక్ మనవరాలి వస్త్రాలంకరణకు, మల్కాపూర్‌లో గోపు మల్లారెడ్డి కుమార్తె హల్దీకి, రేణికుంటలో దావు సంపత్ రెడ్డి కుమార్తె పెళ్లికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## హరితహారంతో పచ్చదనం పట్ల స్ఫూర్తినిచ్చిన స్పోర్ట్స్ అసోసియేషన్



**దేవరకొండ, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ భవన ఆవరణలో అధ్యక్షుడు ఎన్.వి.టి సభ్యులతో కలిసి ఆపిల్ ఫ్రూట్ మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పులను ఎదుర్కొనాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంతకుముందు దేవరకొండ రోడ్ల ఇరువైపులా వేప, కానుగ చెట్లతో పచ్చదనం కనిపించేదని, ఇప్పుడు అవి లేక ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని గుర్తుచేశారు. చెట్లు గాలి శుద్ధి, నీటి సంరక్షణ, ఆక్సిజన్ విడుదల వంటి అనేక ప్రయోజనాలు కలిగిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 100 మొక్కలు నాటినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పంతులాల్ నాయక్, సముద్రాల వెంకన్న, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, జమీర్, చైతన్య, బత్తుల సురేష్, ఏడుకొండలు, లక్ష్మణ్ తదితర క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

# నేడు కేడీసీసీ, సింగల్ విండో కార్యాలయాల ప్రారంభం



**కమాన్‌పూర్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కమాన్‌పూర్ మండల కేంద్రంలో రూ. 65 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం, రూ. 79 లక్షలతో నిర్మించిన కేడీసీసీ బ్యాంక్‌ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కరరావు కోరారు.

# అచ్చంపేటలో మెగా సర్జికల్ క్యాంప్ ప్రారంభం



**అచ్చంపేట, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏరియా హాస్పిటల్‌లో మూడో విడత మెగా సర్జికల్ క్యాంప్‌ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌లో ప్రజలు, రోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ రవి నాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ తార సింగ్, పగడాల శ్రీనివాస్, ప్రతీప్ రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ప్రజల మద్దతు పెరుగుతోంది

## అంజయ్య యాదవ్



**యాచారం, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా తాటిపర్తి, కుర్మిద్దా గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ గడపగడపకు వెళ్లి కేంద్ర పథకాలు వివరించారు. "బీఆర్ఎస్ మోసం, కాంగ్రెస్ మాట తప్పింది. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్, యాదగిరి రెడ్డి, రవీందర్, బీరప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే బోనాల పండుగ ఇబ్రహీంపట్నం ఎమ్‌బీఆర్ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో వద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో పోచమ్మ దేవాలయానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అనుగ్రంతో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, పాడి బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి: సిపిఎం డిమాండ్



**కల్వకుర్తి, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. "బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై గట్టిగా పోరాడాలి" అని సిఐటియు రాష్ట్ర నాయకుడు ప్రసాద్ అన్నారు. స్థానిక ఎన్నికలు ఆలస్యం కావడం అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీనివాసులు, బి. ఆంజనేయులు, మల్లయ్య, కృష్ణారెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా దరఖాస్తుకు 13వ తేదీ చివరి గడువు



**మాడుగుల, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం ఆగస్టు 13లోగా దరఖాస్తు చేయాలి. జూన్ 5, 2025లోపు భూభారతిలో డిజిటల్ పాస్‌బుక్ పొందిన, 18 -59 ఏళ్ల వయస్సు కలిగిన రైతులు అర్హులు.
ఆధార్, నామినీ ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్‌తో సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి సూచించారు. రెన్యూవల్ అవసరమున్న రైతులు ఆగస్టు 12లోగా వివరాలు సవరించుకోవాలి అని పేర్కన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**గాజులరామారం, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు బాలాజీ లేఔట్, కృష్ణ మహాలక్ష్మి నగర్, జగద్గిరిగుట్ట కాలనీవాసులు డ్రైనేజీ, వీధిదీపాలు, సిసి రోడ్లు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాలను స్వీకరించిన శ్రీశైలం గౌడ్, "సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తా" అని హామీ ఇచ్చారు. బంధం కుంట శుభ్రత, చెత్త డంపింగ్, మంచినీటి సమస్యలతో పాటు పార్క్, ఫంక్షన్ హాల్, బస్తీ దవాఖాన ఏర్పాటుపై చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై సీఎం చొరవ కోరిన టీఆర్టీఎఫ్




**హైదరాబాద్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నేరుగా చొరవ చూపాలని టిఆర్టీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో తీర్మానం చేశారు. "కమిటీలు ఏర్పాటు చేసినా పరిష్కారం లేకపోవడం బాధాకరం. 317 జీఓ, పాత పెన్షన్, పదోన్నతులు, బదిలీలపై తక్షణ చర్యలు అవసరం" అని అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావాలి అశోక్ కుమార్, సుంకిశాల ప్రభాకర్ రావు, గోవర్ధన్, కోల రాజు నాయక్, మహేందర్ రాజు, రణధీర్, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ఆదర్శంగా తీజ్ సంబరాలు





**కడ్తాల్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కొంద్రుఘాని బోడు తండాలో గిరిజనులు భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. లంబాడీ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగలో యువతులు మొలకల పూజలు, ఉయ్యాల పాటలు, గిరిజన నృత్యాలతో తండా వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు.తీజ్ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీచంద్ రెడ్డి, జైపాల్ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. "తీజ్ పండుగ లంబాడీలకు బతుకమ్మలా పవిత్రమైనది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది" అని నాయకులు పేర్కొన్నారు.తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు నిర్వహించబడుతుంది. పెళ్లికాని యువతులు ఉపవాస దీక్షలతో, మొలకల పుట్టలను పూజిస్తూ, కులదేవతలకు నైవేద్యాలు సమర్పిస్తూ, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. చివరి రోజు ఊరేగింపులతో తీజ్ ముగింపు వేడుకలు నిర్వహిస్తారు .ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, గంప వెంకటేష్, గీత నరసింహ, భాస్కర్ రెడ్డి, బిచ్చ నాయక్, బిక్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

-బి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – మాధవి ల కుమారుడు సాయి ప్రసన్న కుమార్ – వెన్నెల వివాహమహోత్సవం ఆదివారం నాడు గుంటూరు జిల్లా,మంగళగిరి,సికె కన్వెన్షన్ హాల్ లో జరిపారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వివాహ మహోత్సవం లో పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెల్షిరు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచారిని విమర్శించే స్థాయి మీకు లేదు

-బీజేపీ నేతల ఘాటైన స్పందన



**మాడుగుల, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారి పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు అనర్హమని, అవి స్థాయి మీరిన వ్యాఖ్యలుగా అభివర్ణించారు బీజేపీ నేతలు. పూటకో పార్టీ మారే నేతలు స్వార్థ రాజకీయాలపై మాట్లాడడం విడ్డూరమని మండిపడ్డారు. ఆచారి I కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, జాతీయ రహదారి, గీత కార్మికుల లైసెన్సులు, రైతులకు నష్టపరిహారం, కేంద్ర నిధుల సమీకరణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించినట్టు నేతలు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాటం ప్రజల మదిలో నిలిచిపోయిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అమలు చేయకపోవడం, మోసపూరిత ప్రచారం ద్వారా ఓట్లు దండుకోవడం ప్రజలకు స్పష్టమైందని, ఆచారి ప్రజాదరణ రోజురోజుకీ పెరుగుతోందని నేతలు తెలిపారు. బీసీ నాయకుడిపై అవగాహన లేకుండా విమర్శలు చేయడం తగదని, నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పల్లేటి జగన్, ఆదిమల్లగిరి, దామర్ల అశోక్, ఈర్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకంలో నామినీ పేరు మార్చుకొనే అవకాశం వుంది

**దోమ మండలం ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతు బీమా పథకంలో నామినీ పేరు మార్చుకోవడానికి అవకశం వచ్చింది కావున ఎవరైనా రైతులు నామిని పేరు మార్చుకోవాలనుకుంటే నామిని చనిపోయిన లేదా కొత్తగా మార్చుకోవాలి అనుకుంటే రైతు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా అప్లికేషన్ ఫారం తీసుకొని స్వయంగా రైతే వచ్చి రైతు వేదికలో ఇవ్వాలనీ దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలిపారు.

## ఘనంగా బట్టు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మాడుగుల, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువా, పుష్పగుచ్ఛం, మిఠాయిలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్యార. నర్సింహా, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కార్యకర్తలు కొప్పుల శేఖర్ గౌడ్, నేనావత్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ



**భీమవరం, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భీమవరం మండలం సుంకరపల్లి గ్రామానికి చెందిన సెగ్యం లక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. శస్త్రచికిత్సకు అవసరమైన ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న ఆమెకు మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవ తీసుకున్నారు. సీఎం సహాయనిధి ద్వారా రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సహాయం ఆమె కుటుంబానికి ఊరట కలిగించింది.

## ఫైలేరియా నిర్మూలనకు మందుల పంపిణీ

ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నేతృత్వంలో కార్యక్రమం



**సంగారెడ్డి, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం భాగంగా శనివారం సాయినగర్ కాలనీలో మాస్ డ్రగ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మందుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు డైఇథైల్ కార్బామజిన్ (డీఈసీ), అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేసి ఫైలేరియా నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాతీయ ఫైలేరియా నియంత్రణ విభాగం సంయుక్త సంచాలకులు డాక్టర్ అమర్‌సింగ్ నాయక్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ నాగ నిర్మల, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సునంద, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి, రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శశికర్, మహేశ్వర వైద్య కళాశాలకి చెందిన జూనియర్ వైద్యులు, జిల్లా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**హైదరాబాద్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వడ్డెర సంఘం సమావేశం నిర్వహించారు.

ఈ నెల 12న శ్రీశైలంలో రాష్ట్ర సత్రం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి మల్లి, 8 జిల్లాల వడ్డెర ప్రతినిధులు పాల్గొన్నారు.

"వడ్డెరలకు దశాబ్దాలు గా అన్యాయం జరుగుతోంది. ఎస్టీగా గుర్తించి న్యాయం చేయాలి" అని నాయకులు పేర్కొన్నారు.

## గమ్యం చేరేదేలా..!

అవస్థల్లో ప్రయాణికులు




**నల్లగొండ ,ఆగస్టు 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్లగొండ బస్టాండ్ లో పండగ సందర్భంగా తిరుగు ప్రయాణాల్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు దూరప్రాంతానికి వెళ్లేవారికి సమయానికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని,అసహనం వ్యక్తపరుస్తున్న ప్రయాణికులు రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను గమ్యస్థానంకు చేర్చాలని బస్సులు వచ్చిన తర్వాత మాత్రమే టికెట్లు ఇస్తున్న తరుణంలో టికెట్ కౌంటర్ వద్ద కుస్తీలు పడుతూ బారులు తీరిన ప్రయాణికులు టికెట్లకు కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


## ఘనంగా బోనాల పండుగ



**నల్లగొండ, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్గొండలోని కతాలగూడెంలో ఆదివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా వెళ్లి, స్థానిక ముత్యాలమ్మ అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండంపల్లి సత్తయ్య గౌడ్, పజ్జూరి పరమేశ్ గౌడ్, అంజయ్య, మధు, ఇంద్రయ్య, వెంకటేశ్, శ్రీహరి, లక్ష్మణ్, సైదులు, ప్రదీప్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

షేక్ పేట్ డివిజన్ లో ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్ పర్యటన...



**షేక్ పేట్, ఆగస్ట్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని షేక్పేట్ డివిజన్ పరిధిలోని బూత్ ఇన్చార్జిలతో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ విశ్వనాథ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ ల పరిధిలోని ప్రతి ఒక్కరితో మాట్లాడి అతి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి ఈ సందర్భంగా ఓటర్లకు విశ్వనాథ్ వివరించారు. ఓటర్లకు నమూనా బ్యాలెట్ పేపరును ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్పేట్ డివిజన్ ప్రెసిడెంట్ డి.సత్యనారాయణ, అప్రోచ్, జ్యోతి, శేఖర్, ఉమర్, ముజీబ్, బాలు, రఘు, మక్బూల్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఉద్యానవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ ఉద్యానవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, సింగరేణి జెనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డితో కలిసి సందర్శించారు. పార్క్‌లోని జిమ్ పరికరాలు చెడిపోయిన విషయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిని మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సైడ్ డ్రైనేజీపై పైకప్పు నిర్మాణం, క్యాంటీన్‌ను వినియోగంలోకి తీసుకురావడం, పార్క్‌లో లైటింగ్, ఫౌంటెన్ లైటింగ్ వంటి సౌకర్యాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ సందర్శనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు

# కల్వకుర్తి డివిజనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గార్లపాటి సతీష్



**కల్వకుర్తి, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఉప కార్యాలయంలో జరిగిన సమావేశంలో గార్లపాటి సతీష్ కుమార్‌ను డివిజనల్ ప్రెసిడెంట్‌గా నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు మాట్లాడుతూ, "డివిజన్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు జరగకుండా బాధితులకు న్యాయం చేయాలి" అని సూచించారు.సతీష్ కుమార్ మాట్లాడుతూ, "నాకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాను" అని తెలిపారు.సీనియర్ నాయకుడు ఎల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్రంలో కీలకపాత్ర పోషిస్తోంది. ఈ నియామకం హర్షించదగినది" అని అభిప్రాయపడ్డారు.అనంతరం పలువురు ప్రతినిధులు, సభ్యులు సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బడుగు వర్గాల దిక్సూచి పుంజాల శివశంకర్‌కు ఘన నివాళి



**కరీంనగర్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా బొమ్మకల్లోని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహంలో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ 96వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, శివశంకర్ బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల సాధనలో కీలకపాత్ర పోషించిన అభినవ అంబేద్కర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించి అష్టకష్టాలు ఎదుర్కొంటూ దేశానికి సేవలందించిన మహనీయుడిగా శ్లాఘించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, ట్యాంక్ బండ్‌తో పాటు అన్ని జిల్లాల్లో శివశంకర్ విగ్రహాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సత్తినేని శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బొమ్మ రాధాకృష్ణ, నలువాల రవీందర్, కనకం అమర్, పుదరి తిరుపతి, బొల్లం లింగమూర్తి, ముప్పిడి బాలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో శనివారం రాత్రి వరుస దొంగతనాలు చోటుచేసుకోవడంతో స్థానికులలో భయాందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ఆదివారం బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, తొమ్మిది ఇళ్లలో దొంగతనాలు జరగడం బాధాకరమని వ్యాఖ్యానించారు.పట్టణ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు, రాత్రి పెట్రోలింగ్, కట్టుదిట్టమైన పహారా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరారు. నేరగాళ్లను త్వరితగతిన పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కేఎల్ఐ కాల్వకు గండి

## రైతుల ఆవేదన



**వెల్దండ, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండలంలోని లచ్చుపురం సమీపంలో ఉన్న కేఎల్ఐ కాల్వకు ఆదివారం తెల్లవారుజామున గండి పడటంతో సాగునీరు వృథాగా పోతుంది. ప్రతి సీజన్‌లో ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని, పంట పొలాలు నీట మునిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కాల్వ గండిని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, యువజన నాయకుడు పోలే అశోక్ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, కాల్వ నాణ్యతపై పునరాలోచన అవసరమని సూచించారు. ఇటీవల కాల్వలపై అధికారుల పరిశీలన కూడా కొనసాగుతున్నదని సాక్షి నివేదికలో పేర్కొనబడింది. డీ-82 కాల్వ తరచూ తెగిపోతుండటంతో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం కష్టంగా మారిందని అధికారులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**
సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

**మిషన్**
- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

# అల్ఫోర్స్‌లో జాతీయ విద్యా విధానంపై అవగాహన




**కరీంనగర్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హైస్కూల్ (సీబీఎస్ఇ)లో జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన విద్యా విధానం ఉపాధ్యాయులు విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకుని, సృజనాత్మక బోధనకు దోహదపడాలని సూచించారు. రిసోర్స్ పర్సన్స్ ఎన్.ఎస్. శ్రీనివాస్, సంజీవ్ కుమార్ తదితరులు మార్పులపై ఉపాధ్యాయులకు శిక్షణ అవసరమని తెలిపారు.

# పోచమ్మ తల్లి ఆలయం సందర్శించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పఠాన్ చెరు, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రావణ మాసం బోనాల సందర్భంగా రామచంద్రపురం 112 డివిజన్‌లోని ఐదుగుల పోచమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్సీ అంజి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్క్ అభివృద్ధిపై సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# వివాహా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కర్నూలు జిల్లా ఆస్పరి మండలం అట్టేకల్ గ్రామంలో జరిగిన టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ సోదరుడి వివాహా కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు...అనంతరం గ్రామస్తులతో సమావేశమైన ఎంపీ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు..

# చెన్నూరు అభివృద్ధిపై మంత్రి వివేక్ సమీక్ష



**మందమర్రి, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మందమర్రి కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీలపై పంచాయతీ రాజ్, మున్సిపల్, రెవిన్యూ శాఖలతో చర్చించారు.మీడియాతో మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెన్నూరు అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు ?200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో అడ్మిషన్లు పెరిగాయని పేర్కొన్నారు.సింగరేణిలో కొత్త గనులు, ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, స్థానికులకు అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. చెన్నూరులో 3,800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ?100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయని, పారదర్శకత కోసం బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్లకే పరిమితమైందని, అదే నిధులతో పేదలకు ఇండ్లు నిర్మించవచ్చని విమర్శించారు.

# బీసీ హక్కుల కోసం ఢిల్లీలో ధర్నా ద్వారా దేశవ్యాప్త చర్చ




**కరీంనగర్, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ డిసిసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసిన చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయని అన్నారు. కేంద్రం ఆమోదించకపోవడంతో జూలై 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించామని తెలిపారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను బీసీ రిజర్వేషన్ల నుంచి తొలగించాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, అదే ధైర్యంతో గుజరాత్, యూపీ, మహారాష్ట్ర, ఏపీ ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ నేత కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో కలిసి ఢిల్లీలో ధర్నా చేయాలని డిమాండ్ చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి
# కేంద్ర మంత్రి స్పందన



**రామడుగు, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామడుగు మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో తాగునీటి ఎద్దడి సమస్యపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించి బోరు మంజూరు చేయడంతో గ్రామంలో బోర్ వెపించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా బండి సంజయ్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట ఆగస్టు 10( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవ పండుగ తీజ్ వేడుకల్లో పాల్గొన్న,టిపిసిసి ఉపాధ్యక్షు లు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు, గిరిజన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ కు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం



**నాగార్జునసాగర్ ,ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి వరద నీరు వస్తుండడంతో సాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టానికి 590 అడుగులకు చేరుకుంది. దాంతో ప్రాజెక్టు అధికారులు ఆదివారం ఉదయం రెండవసారి డ్యాం రెండు గేట్ల ద్వారా నీటిని దిగు కృష్ణకు విడుదల చేశారు. సాయంత్రం ఐదు గంటలకు ఎనిమిది గేట్ల ద్వారా నీటిని విడుదల కొనసాగిస్తున్నారు. ఎగువ కృష్ణ నుండి వచ్చే నీటి వరదను అంచనా వేస్తూ గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం590 అడుగులకు గాను590 అడుగులుగా ఉన్నది. 590అడుగులు టీఎంసీలలో312.0450 కు సమానం. కుడి కాలువకు 6,465 క్యూసెక్కుల్లో ఎడమ కాలువ 7,518 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం 29,394 క్యూసెక్కులు ఎస్ ఎల్ బి సి 1800 మొత్తం నీటి విడుదల 1,10,277 క్యూసెక్కులు, ఎనిమిది క్రస్ట్ గేట్ ల ద్వారా 64,800 క్యూసెక్కులు, శ్రీశైలం నుండి సాగర్ జలాశయానికి నీటి రాక 65,842 క్యూసెక్కులు గా ఉన్నది.పర్యాటకుల సందడి
వరస సెలవు దినాలు కావడంతో నాగార్జునసాగర్ కు పర్యాటకులు తాకిడి పెరిగింది. ఆదివారం డ్యామ్ గేట్లు కూడా తెరవడంతో మరింత సందడిగా మారింది. దీంతో బుద్ధవనం లాంచి స్టేషన్ ఎత్తిపోతల అనుపు వ్యాపార సముదాయాలు సందడిగా మారాయి.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మట్ట వెంకటయ్య




**వెల్దండ, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సడమోని రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని పరామర్శించిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, భరోసా కల్పిస్తూ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని సోదరుడు సడమోని గోపాల్‌కు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.డీ. రషీద్, అన్నపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్, గుద్దటి కిష్టాలు, పుట్ట యాదయ్య, అమీద్, రేవల్లి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి



**కరీంనగర్, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి జిల్లాలో ఖో ఖో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని, క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నదే లక్ష్యమని జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా క్రీడాకారుల్లో ప్రతిభకు కొదవలేదు. క్రమశిక్షణతో శిక్షణ పొందితే ఖచ్చితంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరు. ఖో ఖోకు పూర్వ వైభవం తీసుకురావడమే మా లక్ష్యం. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు కృషి చేస్తాం. క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమవుతుంది. చదువుతో పాటు క్రీడల్లో రాణించిన వారు ఉద్యోగ అవకాశాలు పొందగలరు" అని తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల నుంచి 130 మంది క్రీడాకారులు, 20 మంది టెక్నికల్ అఫీషియల్స్, 30 మంది సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనం, నగదు ప్రోత్సాహకాలు సుడా చైర్మన్ అందించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన నరేందర్ రెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. మహేందర్ రావు, ఉపాధ్యక్షులు సీఐ కుమారస్వామి, డాక్టర్ వేల్పుల కుమారస్వామి, రవీందర్, మహినోద్దీన్, సూర్యప్రకాశ్, బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, టి లక్ష్మయ్య, అంతర్జాతీయ కోచ్ నరేష్, గెల్లు మధుకర్, కె. వెంకటేష్, బి. రాజు, డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో డ్రైవర్స్ సంఘం తొలి సర్వసభ్య సమావేశం



**కరీంనగర్, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్స్ సంఘ భవనంలో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డ్రైవర్ల సమక్షంలో తొలి సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ హాసమ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సర్దార్ మంజీత్ సింగ్, అసోసియేట్ అధ్యక్షుడు పద్మారావు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నర్సింగారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎండి వారీస్ నవాబ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కొందరిపై 6 సంవత్సరాల బహిష్కరణ విధించాలని తీర్మానించారు. డ్రైవర్ల సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.పదవీ విరమణ పొందిన గంగిపల్లి నరసయ్యను ఘనంగా సత్కరించి పదివేల రూపాయల చెక్కు, శాలువాతో సన్మానించారు. జూనియర్ సహాయకుడిగా ప్రమోషన్ పొందిన బి. రామును సంఘం తరఫున వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట బస్టాండ్‌లో మరుగుదొడ్ల ఏర్పాటుకు కేంద్ర మంత్రి హామీ



**ఇల్లంతకుంట, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత కొంతకాలంగా మరుగుదొడ్ల లేక ప్రయాణికులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నేతలు, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి మహేష్, చిమ్మనగోట్టు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షుడు వజపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ పశ్చిమ, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బాలసముద్రం, వడ్డేపల్లి ప్రాంతాల్లో రూ.70 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం వడ్డేపల్లి చెరువు వద్ద బోనాల ఉత్సవాల్లో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.

## ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర వైఖరిపై కాంగ్రెస్ ఆగ్రహం



**హనుమకొండ, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హనుమకొండ కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఓటు హక్కును అపహాస్యం చేస్తూ, ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ నేతలు, మాజీ ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ



**పెద్దపల్లి, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గంలోని కోనరావుపేట గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం ఘనంగా జరిగింది. నూతనంగా నిర్మించిన ఇంటిలో ఆవుల ఐలమ్మ దంపతులు గృహప్రవేశం జరుపుకోగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారంలో పాలిటెక్నిక్ తక్షణ ప్రవేశాలు




**కాటారం, ఆగస్టు 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఆగస్టు 11న తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా. రాజ్ కుమార్ తెలిపారు. పదవ తరగతి పాసైనవారు, పాలీసెట్ 2025 పరీక్ష రాసి సీటు పొందని విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలతో కళాశాలను సంప్రదించి ప్రవేశం పొందవచ్చని సూచించారు.

## తళ్లపెల్లి-బేగంపేట్ మార్గంలో వంతెన నిర్మాణం అవసరం



**ఇల్లంతకుంట, ఆగస్టు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇల్లంతకుంట మండలానికి చెందిన తళ్లపెల్లి గ్రామం నుంచి బేగంపేట్ వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్ట్‌పై అనేక మంది రైతులు ఆధారపడుతున్నారు. వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్వర్ట్ స్థానంలో పక్కా వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వంతెన నిర్మాణం ద్వారా రైతులకు, ప్రజలకు సురక్షిత రాకపోకలు సాధ్యమవుతాయని కోరుతున్నారు.

